
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 225 | మంగళవారం, 24-2-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 8 | వెల రూ. 5/-

పొదిల ఫౌండేషన్
PODILA FOUNDATION
2025-2026
S10 AWARDS
ceremony
Celebrating Outstanding Leadership
April 14 2026
11.00 AM TO 6.00 PM
CONT NO: 9133399979
Location :
IT HUB HITEC CITY
HYDERABAD
S10awards2025@gmail.com



# ఉద్యోగులు, పింఛనర్లకు తెలంగాణ మంత్రివర్గం శుభవార్త

## ఉద్యోగులు, పింఛనర్ల నగదు రహిత చికిత్స పథకానికి కేబినెట్ ఆమోదం

## త్వరలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు డిజిటల్ ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు

## 60 ఏళ్లలోపు ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే రూ.10 లక్షలు

**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలకు ఆమోదం తెలిపింది. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం - దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించకుండా ప్రమాద బీమా పథకం. ప్రజా ప్రభుత్వం తొలిసారిగా సింగరేణిలో, ట్రాన్స్ కోలో ఉద్యోగ వర్గాలకు ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరికీ ఈ పథకాన్ని విస్తరించింది. ఉద్యోగులు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.1.2 కోట్లు బీమా పరిహారం అందుతుంది. సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు, వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు కలిపి మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుంది. క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ - దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూస్తున్న ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది. తాజా స్కీమ్ తో ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంపానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఈ పథకం వర్తిస్తుంది.దీనిపై మొత్తం 1998 రకాల వైద్య చికిత్సలు అందిస్తారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం కోసం ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేస్తారు. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం వాటాగా చెల్లిస్తే, అంతే సమాన మొత్తంలో ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుంది. ఏడాదికి ఉద్యోగులు రూ. 528 కోట్లు, అంతే మొత్తంలో ప్రభుత్వ వాటా కలిపి మొత్తంగా రూ.1056 కోట్ల తో క్యాష్ లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ అమలవుతుంది. డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ - ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్యులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలో ఉన్న అన్ని ఆసుపత్రులను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గారి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు.ఇందులో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారు, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి గారు సభ్యులుగా ఉంటారు. హెచ్ఎండీఏ పరిధిలోకి మరో 4 గ్రామాలు - వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్ పేట మండలం టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్ఎండీఏ పరిధిలో చేర్చారు. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం -- మంత్రివర్గ సబ్ కమిటీ నివేదిక మేరకు మెట్రో ఫేజ్ -1 ను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి స్వాధీనం. మెట్రో ఫేజ్ 2 విస్తరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ గా విస్తరణ. టీజీ హౌసింగ్ బోర్డు ఆధీనంలోని 239 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన పండ్ల మార్కెట్ ఏర్పాటు. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ ఆధ్వర్యంలోని ఇంజనీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాలు. నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 21 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి భూములు కేటాయింపు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాలను రక్షణ శాఖ (డిఫెన్స్ ల్యాండ్) నుంచి తీసుకున్నందున సమాన విలువైన భూములు కింద రక్షణ శాఖకు కాప్రా మండలంలో 153 ఎకరాలు బదలాయింపు. భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయింపు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామంలో 20 ఎకరాలు కేటాయించింది.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి 3 ఎకరాల 12 గుంటలను దేవాదాయ శాఖకు కేటాయించింది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యుబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ జారీ. మంత్రిమండలిలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, వాకిటి శ్రీహరి గారు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# తెలంగాణలో ఈదురుగాలుల బీభత్సం



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నగరంలోని ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, గాంధీనగర్, అంబర్‌పేట్, బర్కత్‌పురా, చంపాపేట్, సైదాబాద్, కర్మన్‌ఘాట్, అబిడ్స్, బషీర్‌బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. మేడ్చల్ జిల్లాలో ఉదయం నుంచి పొడిగా ఉన్న వాతావరణం మధ్యాహ్నం కాగానే ఒక్కసారిగా మబ్బులతో కమ్ముకుంది. వేగంగా ఈదురు గాలులు వీచి భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్ పరిసరాలైన హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ లాంటి పలు చోట్ల వాన చినుకులు నేలను తాకాయి. రాబోయే మూడు రోజుల పాటు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# తెలంగాణ ఆర్టీసీకి 1,085 ఎలక్ట్రిక్ బస్సులు

## ఆర్టీసీకి బస్సులు సరఫరా చేయనున్న ఒలెక్ట్రా సంస్థ

## పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ-బస్సుల సరఫరా

## బస్సుల సరఫరాకు లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసిన ఆర్టీసీ





**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** తెలంగాణ ఆర్టీసీకీ 1085 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయి. ఆర్టీసీ సంస్థకు ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓ.జి.ఎల్ ) బస్సులను సరఫరా చేయనుంది. ఈ మేరకు ఒలెక్ట్రా సంస్థకు టీజీఎస్ఆర్టీసీ లెటర్ అఫ్ ఇంటెంట్ (ఎల్.ఓ.ఐ) జారీ చేసింది. పీఎం ఈ డ్రైవ్ పథకంలో భాగంగా పర్యావరణ అనుకూల ఇంధన, విద్యుత్ వాహనాలను ప్రోత్సహించే కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ (సి.ఈ.ఎస్.ఎల్ ) ఆధ్వర్యంలో ఈ లేఖను జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌లో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే నగర రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. పట్టణాలలో ఎలక్ట్రిక్ ప్రజా రవాణాను మరింత వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పీఎం ఈ డ్రైవ్ పథకం కింద టీజీఎస్ ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానుంది. హైదరాబాద్ నగరాన్ని విద్యుత్ రవాణా వ్యవస్థ దిశగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సంస్థ 1085 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకు వస్తుంది. ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ (ఓ.జి.ఎల్ ) సంస్థ ఈ బస్సులను సరఫరా చేయనున్నట్లు ఆర్టీసీ వెల్లడించింది. మేఘా ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అనుబంధ సంస్థ ఓ.జి.ఎల్ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ వాణిజ్య వాహన తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ తయారు చేసే బస్సులను ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. టీజీ ఆర్టీసీకీ ఓలెక్ట్రా సంస్థ 12 మీటర్ల పొడవు ఉన్న లోఫ్లోర్ బస్సులను సరఫరా చేస్తుంది. ఇందులో ఏసీ, నాన్-ఏసీ బస్సులున్నాయి. స్థానిక రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా వీటిని తయారు చేశారు. బస్సు ముందు, వెనుక భాగంలో ఆధునిక ఎయిర్ సస్పెన్షన్ వ్యవస్థతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేస్తాయి. సుమారు 45 నిమిషాల్లో పూర్తిస్థాయి ఛార్జింగ్ చేసుకునే సౌకర్యం ఈ బస్సుల్లో ఉంది. బస్సులో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్‌చైర్ స్థలాన్ని కేటాయించడం కూడా జరిగింది.

## సమ్మక్క-సారలమ్మ దర్శనానికి

# తరలివచ్చిన భక్తజనం

## మేడారంలో మళ్లీ జాతర శోభ



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర గత నెల 28వ తేదీ నుంచి 31 వరకు ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. మహా జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. అయితే ఈ జాతర ముగిసి దాదాపు 20 రోజులకు పైగా అవుతున్నా, భక్తుల రాక మాత్రం ఇప్పటికీ తగ్గడం లేదు. ఆదివారం రెండు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసి, నాగులమ్మ, జంపన్న గద్దెల వద్ద ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులు, పెద్దలు తలనీలాలు అర్పించారు. వన దేవతల గద్దెల ప్రాంగణానికి వచ్చి ఒడి బియ్యం, ఎత్తుబెల్లం, పూలు, నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు, కుంకుమ సమర్పించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు పూజలు చేశారు. మేడారం జాతర తర్వాత ఈ ఆదివారం భక్తుల రద్దీతో మళ్లీ ఆ వాతావరణం కనిపించింది. గద్దెల పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు, హరిత జంక్షన్ అన్ని పరిసరాల్లో రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఆదివారం ఉదయం 7 గంటలకే గద్దెల ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఈ మేరకు ఎస్సై కమలాకర్ బందోబస్తు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గద్దెల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులను క్రమ పద్ధతిలో దేవతల దర్శనానికి పంపించారు.

# కరోనాకు మించిన మహమ్మారి ముంచుకొస్తున్న ఏ ఎం ఆర్

**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ):** కొవిడ్ మహమ్మారి! మన జీవిత కాలానికి సరిపడా పాఠాలు నేర్పిన కరోనాకు మించిన మహమ్మారి మరొకటి వస్తే! అయితే మందుల వినియోగంలో మానవాళి తీరు మారకపోతే భవిష్యత్తులో "యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్" (ఏఎంఆర్) రూపంలో మరో మహమ్మారి ముంచెత్తనుంది. ఇప్పటికే నకిలీ వైద్యం ద్వారా చాపకింద నీరులా ఏఎంఆర్ విస్తరించిందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అర్హత లేని అనేక మంది నకిలీ వైద్యులు రోగులను ఆకట్టుకునేందుకు విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ వినియోగిస్తున్నారు. ఫలితంగా వారం రోజుల్లో తగ్గాల్సిన వ్యాధి, మూడు రోజుల్లోనే మటుమాయం అవుతుంది. రోగులు కూడా ఇదంతా వైద్యుడి చలవే అని సంబురపడిపోయి, మళ్లీ మళ్లీ అదే వైద్యుడిని సంప్రదించి మరింత మొత్తంలో యాంటీ బయాటిక్స్‌ను శరీరంలో నింపేస్తున్న పరిస్థితి. ఇక తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడుల్లో దాదాపు 600 మంది నకిలీ వైద్యులను గుర్తించగా, వీరి వద్ద నుంచి పెద్ద సంఖ్యలో యాంటీ బయాటిక్స్‌ను రికవరీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు.రోగికి ఏదైనా వ్యాధి సోకినప్పుడు దానిని తగ్గించేందుకు వైద్యులు మూడు రకాల యాంటీ బయాటిక్స్‌ను ఉపయోగిస్తుంటారు. వ్యాధి తీవ్రత ఆధారంగా డబ్ల్యూహెచ్‌వో సూచించిన యాక్సిస్, వాచ్, రిజర్వ్ అనే యాంటీ బయోటిక్స్‌ను సూచిస్తుంటారు.



# ఖమ్మం జిల్లాలో విశిష్ట అతిథుల సందడి

## ఖమ్మం జిల్లా చింతపల్లిలో సందడి చేసిన సైబీరియా పక్షులు

**ఖమ్మం(సామాజిక తెలంగాణ):** అత్యంత శీతల ప్రాంతంలో జీవించి పిల్లలను పెట్టేం దుకు ఉష్ణమండల ప్రాంతానికి తరలివస్తాయి. వేసవిలో అత్యంత వేడి ప్రాంతంలో ఉండి గుడ్లు పెట్టి, పిల్లలు పుట్టాక తిరిగి తమ ప్రాంతమైన సైబీరియాకు వెళ్తుంటాయి. రష్యాకు చెందిన ఈ పక్షులను స్థానికంగా ఎర్ర కాళ్ల కొంగలుగా పిలుస్తుంటారు. పెయింటెడ్ స్టాక్ అనేది వీటి శాస్త్రీయ నామం. ఇవి ప్రతి



ఏడాది జనవరిలో సైబీరియా నుంచి ఖమ్మం జిల్లా చింతపల్లికి వస్తుంటాయి. గుడ్లు పెట్టి, తమ పిల్లలను పెద్ద చేసి తిరిగి వెళ్లిపోతుంటాయి. కొన్ని ఏళ్లుగా ఇదే జరుగుతుండటంతో గ్రామస్థులు వీటిని తమ అతిథులుగా భావిస్తున్నారు. సైబీరియా కొంగలు తమ గ్రామానికి వలస వచ్చిన ఏడాది పంటలు బాగా పండుతాయని గ్రామస్థులు తెలిపారు. అయితే గత నాలుగేళ్లుగా సైబీరియా కొంగలు రాలేదన్న గ్రామస్థులు, ఈ ఏడాది మళ్లీ వలస వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## 108 అంబులెన్స్ సిబ్బంది పనితీరు పై సమగ్ర ఆడిట్ నిర్వహించిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షేక్



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 23 :** సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో 108 అంబులెన్స్ నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షేక్ సమగ్ర ఆడిట్ చేపట్టారు. ఈ ఆడిట్ లో భాగంగా మెడికల్ ఎక్విప్మెంట్ నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్, సక్షన్ యంత్రం, మానిటర్లు, డిఫిబ్రిలేటర్, తదితర అత్యవసర సమయంలో ఉపయోగపడే పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది స్పందన, హ్యాండ్లింగ్ విధానం,పరిశుభ్రత ప్రమాణాలు, సేఫ్టీ ప్రోటోకాల్ ను పరిశీలించారు. 108 అంబులెన్స్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరుచుకునే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి,డిస్ట్రిక్ట్ మేనేజర్ రత్నమయ్య, వారి సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీనివాసులు, పైలట్ ఆంజనేయులు ఉన్నారు.

## గ్రంథాలయం బడ్జెట్ సమావేశం నిర్వహణ
### ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ అవేస్ చిస్తీ



**భువనగిరి,ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ :**జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి,భువనగిరి అధ్యక్షులు,ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి గారి అధ్యక్షతన బడ్జెట్ 2026-27 సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది,జిల్లా విద్యాశాఖ సిబ్బంది ,జిల్లా ఉప సంచాలకులు,వయోజన విద్య జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.సుధీర్ మరియు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు 2026-27 బడ్జెట్ అంచనాలును ఆమోదించి, పౌరసంచాలకులు శాఖ,హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు.అదే విధంగా జిల్లా కేంద్ర,గ్రంథాలయం,జిల్లాలోని శాఖా,గ్రంథాలయాలలో మౌలిక,వసతులు కల్పించుట వంటి అంశాలకు ఆమోదం తెలిపామని అన్నారు. మరియు,దీనితో పాటు జిల్లా కేంద్ర గ్రంథాలయం లో దివ్యాంజన్ సెక్షన్ దివ్యాం గులకు కొరకు ప్రారంభిచడం జరిగిందని అన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీచుపల్లి పుష్కర్ ఘాట్ పురోహితులు



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)ఫిబ్రవరి 23 :** సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ ను బీచుపల్లి పుష్కర్ ఘాట్ పురోహితులు అనిల్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ అభిమానంతో ఒకరినొకరి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## న్యూ సిటీ ఫార్మసీ యాజమాన్యం చేత మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌కు ఘన సన్మానం



**సామాజిక తెలంగాణ పత్రిక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి 23:** జమ్మికుంట మెయిన్ రోడ్‌లోని న్యూ సిటీ ఫార్మసీ యాజమాన్యం ప్రోపరేటర్ తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్ ఈరోజు నూతనంగా ఎన్నికైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ (దిలీప్ )మరియు 21వ వార్డ్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా చైర్మన్ కీ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.అలాగే . పట్టణ అభివృద్ధి, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ స్థానికులు, వ్యాపారవేత్తలు తమ మద్దతు తెలిపారు.

## కిష్టయ్య కుటుంబానికి పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి;** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం, కమ్మరి కత్త మాజీ సర్పంచ్ రాంచేందర్ తండ్రి . హన్మంత్ గారి రాంకిష్టయ్య, ఆకస్మికంగా మరణించడం ఎంతో విచారకరం.ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ తరఫున మాజీ సర్పంచ్ రాంచేందర్ గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్, టేక్మాల్ మాజీ సర్పంచ్ ఎ. పాపయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎ. సాగర్, టేక్మాల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ మరియు తార సింగ్ తదితరులు పాల్గొని రాంకిష్టయ్య కు ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# మైనారిటీ ఉచిత రుణాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి,ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధి, స్వయం,ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ) ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ పథకం (ఎకనామిక్ సపోర్ట్ స్కీం) క్రింద రెండు ముఖ్యమైన పథకాలను 2025--26 ఆర్థిక సంవత్సరానికి అమలులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. తుర్కా,కాశా ముస్లిం వర్గానికి టూల్‌కిట్లు & జనరేటర్ల పంపిణీ,రాళ్లు కత్తిరించే వృత్తిలో నిమగ్నమైన పేద తుర్కా కాశా ముస్లిం,వర్గానికి చెందిన లబ్ధిదారుల పునరావాసం,జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతుంది.ప్రతి లబ్ధిదారుడికి రూ.60,000/- చొప్పున,రూ.10,000/- విలువైన టూల్‌కిట్ మరియు రూ.50,000/- విలువైన జనరేటర్ ను 100% సబ్సిడీతో ఒకేసారి అందించబడుతుంది.మైనారిటీ యువతకు ఈ-స్కూటర్ల పంపిణీ (పైలట్ ప్రాజెక్ట్)మైనారిటీ యువత (పురుషులు) ఆర్థికంగా బలోపేతం కావడానికి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ-స్కూటర్ల పంపిణీ పథకం అమలులో ఉంది.ఈ పథకంలో ఈ-స్కూటర్ యూనిట్ వ్యయం సుమారు రూ.1.50 లక్షలు కాగా, అందులో 80% సబ్సిడీ (రూ.1.20 లక్షలు) ప్రభుత్వం అందిస్తుంది. మిగిలిన 20% (రూ.30,000/-) లబ్ధిదారుడి వాటాగా ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులను ఉబర్ / రాపిడో / ఓలా వంటి సేవా సంస్థలతో అనుసంధానం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.ఆన్‌లైన్ దరఖాస్తుల వివరాలు: ఈ రెండు పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు తేది: 20-02-2026 ఉదయం 10:30 గంటల నుండి తేది: 01-03-2026 రాత్రి 11:59 గంటల వరకు TGOBMMS వెబ్‌సైట్ : http://tsob-mms.cgg.gov.in లో స్వీకరించబడతాయి.

ఎల్జీబిలిటీ :

1. తుర్కా కాశా ముస్లిం కమ్యూనిటీ సర్టిఫికేట్
2. ఆధార్ కార్డు మరియు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు)లను చిరునామా ఆధారంగా తప్పనిసరిగా సమర్పించాలి.
3. దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో ఉండాలి
4. గత 5 సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ) ద్వారా ఎలాంటి ఆర్థిక సహాయం పొందకుండా ఉండాలి.

**స్కీం ఎలిజిబిలిటీ...**

1. మైనారిటీ కమ్యూనిటీ సర్టిఫికేట్.
2. ఆధార్ కార్డు మరియు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు)లను చిరునామా ఆధారంగా తప్పనిసరిగా సమర్పించాలి.
3. దరఖాస్తుదారుని వయస్సు 21 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండాలి.
4. దరఖాస్తుదారు కనీస విద్యార్హతగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, దరఖాస్తుదారుని డ్రైవింగ్ లైసెన్సు (జీరో కేసెస్ ), పాన్ కార్డు మరియు గత 5 సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ) ద్వారా ఎలాంటి ఆర్థిక సహా యం పొందకుండా ఉండాలి.ఈ అవకాశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలోని అర్హులైన తుర్కా కాశా ముస్లిం,మరియు మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారిణి,జయమ్మ తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా

**చింతపల్లి ఫిబ్రవరి23(సామాజిక తెలంగాణ);** మతసామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గత రెండు రోజుల నుండి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న 57వ హజరత్ అబ్బాస్ దర్గా ఉర్సు ఉత్సవాలకు సోమవారం పల్లా వెంకట్ రెడ్డి, నెల్లికంటి సత్యం సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, యూసుఫ్ పాషా వారికి ఘన స్వాగతం పలికి పూలమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా సామరస్య పూర్వక వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు.



సమాజంలో భేదభిప్రాయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరు పరమత సహనం చాటుతూ ఐక్యమత్యంతో ముందుకెళ్లాలన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘటించారు. దర్గా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావ్, నాయకులు వేముల బుచ్చయ్య, చేపూరి వెంకటయ్య, గనిపల్లి రాములు, సైదులు, మల్లయ్య, రామకృష్ణ, అబ్బయ్య, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి కుటుంబం పై దాడి చేసిన రెండు నెలల పసిపాప మరణానికి కారణమైన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

**మక్తల్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఇ నెల 18వ తేదీన మల్లన్న జాతర సందర్భంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు వెనుకబడిన కులానికి చెందిన ( చాకలి కులానికి చెందిన) కుటుంబంపై దాడి చేసి కొట్టిన రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన సర్పంచ్ తుకారాం రెడ్డి తో పాటు 8 మందిని కఠినంగా శిక్షించాలని కుల నిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మల్లన్న జాతర సందర్భంగా దేవాలయంలోకి వెళ్ళనివ్వకుండా చాకలి కుటుంబాన్ని అడ్డుకోవడమే కాక చట్ట వ్యతిరేకంగా దేవాలయ ప్రవేశానికి రూ 100 టికెట్ పెట్టడాన్ని ప్రశ్నించినందున పెత్తందారీ భూస్వామ్య భావజాలం కు గ్రామంలో ప్రతినిధులుగా కొనసాగుతున్న రెడ్డి కులస్తులు తుకారాంరెడ్డి నాయకత్వంలో చాకలి కుటుంబం పై దాడి చేయడం రూమ్ లో వేసి కొట్టడం చట్ట వ్యతిరేకమే కాకుండా అ ప్రజాస్వామికమైన విధానమని మేము తెలియజేస్తున్నాం వెనుకబడిన కులమైన చాకలి కుటుంబంపైనే ఇ విధమైన విధానాలను అవలంబిస్తున్న గ్రామ రెడ్డీ లు దళితుల పట్ల ఎలాంటి అమానుషాలు కొనసాగిస్తున్నారో అని మేము అభిప్రాయ పడుతున్నాము. గ్రామంలోని రెడ్ల ఆధిపత్యం పై మొత్తం సమగ్ర విచారణ జరపాలని మేము కోరుతున్నాం ప్రభుత్వం వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కుటుంబానికి రక్షణగా కల్పించాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలా కాని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అగ్రకుల పెత్తందారీ భావజాలంతో పీడిత కులాలపై అగ్రకులాలు చేస్తున్న దాడులను ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు పేద వర్గాలు తీవ్రంగా ఖండించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం ఇ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్నఅ జిల్లా కోశాధికారి కమ్మరి నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్



కుమార్ మాగనూరు మండల కార్యవర్గ సభ్యులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపి రజక దీక్షలో మాట్లాడుతూ చిన్నారిని చంపిన
# 8 మంది రెడ్లపై హత్యా కేసు నమోదు చేయాలి
### కలెక్టర్ చొరవ తీసుకుని తుకారంరెడ్డి సర్పంచ్ పదవి నుంచి తొలగించాలి





**సామాజిక తెలంగాణ పత్రిక న్యూస్:** తేది:23-2-2026 సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవంలో రజక కుటుంబాన్ని అతిదారుణంగా కొట్టి రెండు నెలల బేబీని కాలితో తన్ని హత్య చేసిన హంతకులైన 8 మంది రెడ్ల మీద తక్షణం హత్య కేసు పెట్టడమే కాకుండా తుకారాం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కలెక్టర్ ను కోరుకుంటున్నాం. ఎనిమిది మంది రెడ్లపై హత్యకేసు పెట్టె వరకు న్యాయం పోరాటం చేస్తామని దీక్షలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. కార్యక్రమంలో వివిధ రజక సంఘాల రాష్ట్ర నాయకులు, రాజకీయ నాయకులు,నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్,పండగ సాయన్న సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.కృష్ణ ముదిరాజ్ , రజక ఉద్యోగుల సంఘం నాయకులు రైల్వే శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు గోవిందు బాలస్వామి , మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి గున్న సురేష్,పట్టణ అధ్యక్షులు కొట్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్,బిజినేపల్లి అధ్యక్షులు శ్రీనివాస్,గుడ్లనర్వ బాలస్వామి ,రాములు , కృష్ణ వివిధ రజక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తుడుం సమీరా ఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి

**బోనకల్, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):** మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం ఫిబ్రవరి 20వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తుడుం సమీరా కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సర్పంచ్ , ఉప సర్పంచ్ , పాలకవర్గ సభ్యులతో కలిసి కళాశాలకు వెళ్లి జరిగిన ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని , తల్లిదండ్రులకు , చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అనంతరం హైదరాబాదులో చికిత్స పొందుతున్న విద్యార్థిని తుడుం సమీరా, ఆమె తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించి సరైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమీరాతో ఉపసర్పంచ్ కొండ ఫోన్లో మాట్లాడుతూ ఎలా జరిగిందని అడగగా తను ఎగ్జామ్ లో ఫెయిల్ అవుతానని భయంతో దూకాన ని తెలిపింది అన్నారు.

**ప్రిన్సిపాల్ పద్మావతి నీ వివరణ...**విద్యార్థిని సమీరాను కళాశాల సిబ్బంది ఎటువంటి ఇబ్బంది కలిగించలేదని అన్నారు. ఇటీవల జరిగిన ప్రీ ఫైనల్ ఎగ్జామ్ లో ఫిజిక్స్ సబ్జెక్టులో ఆమెకు 2 మార్కులే వచ్చాయని అన్నారు. కానీ సమీరా ఎగ్జామ్ పేపర్ పై తనే టిక్కులు పెట్టుకొని 42 మార్కులుగా దిద్దుకున్నదని అన్నారు. అలా దిద్దుకుంటే రానున్న ఫైనల్ ఎగ్జామ్ లో ఫెయిల్ అవుతావని లెక్చరర్ అన్నారు. దీనితో తను నిజంగానే ఫెయిలవుతానని మనసులో పెట్టుకొని క్లాస్ జరుగుతుండగా వాష్ రూమ్ కి వెళ్ళొస్తానని బయటకు వెళ్లి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ.కళాశాల భవనం పై దూకి ఆత్మహత్యకు పాల్పడిన సమీరాకు హాస్పిటల్లో సరైన వైద్యం అందించి, తను పూర్తిగా కోలుకునే వరకు




ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, మంచి చదువులు చదివించి విద్యార్థులకు ఉన్నత స్థాయికి చేరిస్తే తమకు కూడా మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని, ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కళాశాల సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేస్తే వాళ్ళ జీవితం ప్రశ్నార్థకమవుతుంది : సిడిపిఓ

దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఫిబ్రవరి 23, దేవరకొండ పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం మీద దేవరకొండ అంగన్వాడి ప్రాజెక్టు లయన్స్ డిపార్ట్మెంట్స్ తో కలిసి మండల స్థాయి కన్వర్జెన్సీ సోమవారం నిర్వహించడం జరిగింది. దేవరకొండ సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాలవిహాల వల్ల విద్య ఆగిపోతుందని ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆడపిల్లల జీవితం అంధకారంగా మారుతుందని తల్లిదండ్రులు ఆడపిల్లలకు వయసు వచ్చేవరకు బాల్విహాలు చేయకూడదని వాళ్లు చదువుకునేంతవరకు చదువులు కొనసాగించాడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సిడిపిఓ అన్నారు. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా ప్రభావం కూడా బాలికలపై ఎక్కువగా పడుతుందని సోషల్ మీడియాను



ఎంతవరకు అవసరమో అంతవరకు ఉపయోగించు కోవాలని, తెలియని వ్యక్తులతో చాట్ చేయకూడదనీ,వ్యక్తిగత సమాచారం మరియు ఫోటోలు ఎవరికి పడితే వారికి ఇవ్వకూడదని వారు ఈ సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సాల కమ్మ మాట్లాడుతూ సైబర్ బుల్లింగ్ డిజిటల్ వైలెన్స్ జరిగినట్లయితే 1930 మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. దేవరకొండ ఎంపీడీవో పార్వతి మాట్లాడుతూ గ్రామస్థాయి మీటింగ్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తెలియజేయాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఐకెపి హెల్త్ పంచాయతీ సెక్రటరీలు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాధా విజయలక్ష్మి చిట్టెమ్మ అంగన్వాడి టీచర్స్ పద్మ సుశీల మణెమ్మ సంపద రాజు పాల్గొన్నారు.

# జమ్మికుంట అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం





## మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ విస్తృత పర్యటన

## జమ్మికుంటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నూతన చైర్మన్

**సామజిక తెలంగాణ పత్రిక 23:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలను అభినందించారు. సి హెచ్ . సునీల్ శ్రీ వర్ష ఏం ఆర్ ఎఫ్ టైర్ షోరూమ్‌ను ప్రారంభించి వ్యాపార అభివృద్ధి ద్వారా పట్టణానికి ఉపాధి అవకాశాలు పెరుగుతా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో , పొనగంటి విష్ణు, పొనగంటి మల్లయ్య, సింహాద్రి అప్పన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు. బొమ్మలగుడి శివాలయం ఆవరణంలో అపోలో రిచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యూరాలజీ మెగా హెల్త్ క్యాంప్‌ను సందర్శించి పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , నాయకులు శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో చైర్మన్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, రామకుమారి, సతీష్, వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ చింతల శ్రీనివాస్, నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, ఫజిల్, ప్రవీణ్ తదితరులు హాజరై శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యం ఇచ్చి జమ్మికుంటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమాలు ఆనందోత్సాహ వాతావరణంలో జరిగాయి.





# ఆశా వర్కర్ల ఛలో హైదరాబాద్ ఉద్రిక్తం




**హైదరాబాద్,(సామాజిక తెలంగాణ):** జనవరి నెల పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలని,రూ. 18,000/- లు ఫిక్స్ వేతనం, ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సరిపడా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ ఈ రోజు తేదీ:23.2.2026 న ఛలో హైదరాబాద్ కోటి కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నా చేయాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్లను రాకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి ఆశా వర్కర్లని అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేశారు. అయినా అన్ని ఆటంకాలను అధిగమించి వేలాదిమంది ఆశాలు హైదరాబాద్ కు తరలివచ్చారు. హైదరాబాద్ కోటికి వచ్చిన ఆశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో ఉదయం నుండి వెతికి వెతికి అరెస్టులు చేయించింది. ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ చెక్ చేసి, వాట్సాప్ గ్రూప్ లోని మెసేజ్ లు చూపించాలని పోలీసులు ఆశాలను అనేక ఇబ్బందులకు గురి చేశారు.అయినా వేలాదిమంది ఆశాలు పట్టువీడని విక్రమార్కుడి లాగా కోటి ఆంధ్రాబ్యాంక్ గల్లీలోని 1204 మెట్రో పిల్లర్ వద్ద

**తీవ్ర నిర్బంధాల మధ్య కోటి కమిషనర్ ఆఫీస్ ను ముట్టడించిన ఆశాలు,**

**సమస్యలు పరిష్కారం చేయమంటే అక్రమ అరెస్టులా,**

**సమస్యలపైన ప్రభుత్వం స్పందించకపోతే మా పోరాటాలను మరింత ఉధృతం చేస్తాము.**



నుండి ర్యాలీగా బయల్దేరి కమిషనర్ ఆఫీస్ గేటు వద్దకు వెళుతున్న క్రమంలో నాలుగు రహదారులు సిగ్నల్ వద్ద పోలీసులు ఆశాలను అడ్డుకున్నారు. ఆశా వర్కర్లకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.మహిళలని కూడా చూడకుండా ఆశా వర్కర్లను పోలీసులు ఈడ్చి పడేశారు. ఈ తోపులాటలో నాయకులతో పాటు చాలామంది ఆశా వర్కర్లకు తీవ్రమైన గాయాలయ్యాయి, బట్టలు చినిగాయి.సొమ్మసిల్లి పడిపోయారు. మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు కోటి కమిషనర్ ఆఫీస్ వద్ద ఆశా వర్కర్లు వేలాదిమంది ధర్నా చేశారు. సమస్యలు పరిష్కారం




చేయమని అడిగితే అక్రమ అరెస్టులా అని నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సమస్యలు విన్నవించుకోవడానికి వస్తే ఆఫీసు వద్దకు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. సమస్యలు వినడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదని ఇది ప్రజా పాలన ఎలా అవుతుందని నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తొందరగా పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. నీలా దేవీ రాష్ట్ర కోశాధికారి పి గంగమణి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, హైదరాబాద్ సౌత్ సి ఐ టి యు జిల్లా అధ్యక్షురాలు మీనా, మేడ్చల్ సి ఐ టి యు జిల్లా రేవతి కళ్యాణి నాయకులు రాజశేఖర్ ఆశా యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రాష్ట్ర నాయకులు యాదమ్మ, పద్మ,శ్రీలత, సునీత, కొండా లక్ష్మి ,రేవతి, శోభ , స్వరూప, లత, సుజాత, బాలమణి సంధ్యారాణి రాధా శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో 'గలదారి' హోటల్ ఘనంగా ప్రారంభం

## మాజీ కౌన్సిలర్ కుమార్ కుటుంబానికి కొత్త బిజినెస్ శుభారంభం

## ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చేతుల మీదుగా ఓపెనింగ్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మాజీ కౌన్సిలర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన ఫ్రెష్ హోటల్ 'గలదారి'ని ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకలు సందడిగా సాగాయి.కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు గణేష్ గుప్తా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. హోటల్ ఓపెనింగ్‌తో పాటు ప్రాంతంలో కొత్త వ్యాపార అవకాశాలు పెరిగాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ... "స్థానిక యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా కొత్త వ్యాపారాలు ప్రారంభించడం చాలా గొప్ప విషయం. ఇలాంటి ప్రయత్నాలు అభినంద నీయం. వ్యాపార రంగం బాగుంటేనే ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. 'గలదారి' హోటల్ సూపర్ హిట్ అయ్యి, బాగా నడవాలని కోరుకుంటున్నా. నిర్వా హకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు!"ఈ వేడుక లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హోటల్ 'గలదారి' రాజేంద్రనగర్‌లో కొత్త టేస్ట్, కొత్త ఎంజాయ్‌మెంట్‌తో స్థానికులకు ఆదరణ పొందుతుం దని భావిస్తున్నారు.

# న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం







**సామాజిక తెలంగాణ పత్రిక జనవరి 23 :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ కాకతీయ మెమోరియల్ పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.నువ్వు కాకతీయ స్కూల్ కాండెంట్ కరస్పాండంట్ టి. రవికుమార్ గారి ఆహ్వానం మేరకు.న్యాయవాది మధు మాస్టర్ ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థి స్థాయి లో నుండి ఉపాధ్యాయుల బాధ్యతలను స్వీకరించి అరుదైన అవకాశం పొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది గౌరవ నీయులు మధు మాస్టర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి వారి యొక్క అనుభవాలను, సూచనలను ,సలహాలు ,ఇవ్వడం జరిగింది.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధు మాస్టర్ గారిని శాలువా,పూలమాల తో స్కూల్ యజమాని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యూ కాకతీయ స్కూల్ ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రహదారికి శంకుస్థాపన





**దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఫిబ్రవరి 23:**నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలో వెంకటేశ్వరనగర్ (మాల్ ) 11వ వార్డ్ మజీద్ సమీపంలో సిసి రహదారి నిర్మాణ పనులకు సోమవారం అభివృద్ధి ప్రదాత దేవరకొండ ఎమ్మెల్యే గౌరవ నేనావత్ బాలునాయక్ గారి సహకారంతో నిర్మిస్తున్న సిసి రహదారు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య . ఉప సర్పంచ్ ఖలీల్ బెగ్. గ్రామ నాయకులు అంగిరేకుల గోవర్ధన్. మాస భాస్కర్. పాషా బాయ్. వార్డు సభ్యులు తమ్మడగొని శంకర్. అంకం శ్రీనివాస్ .కనక చారి. హరి ప్రసాద్. బుజ్జి బాయ్. వీరమల్ల శంకర్. దేశిడి నరసింహ. జిట్టా జగదీష్. జావిద్ భాయ్. రాంప్రసాద్. మరియు. మదర్ బేదర్ కోట భాస్కర్. అజార్ బాయ్. అంకం ప్రవీణ్.ఆర్క పల్లి కృష్ణయ్య. మామిడి పరమేష్. నైమ్ బాయ్. పి నరేష్. బ్రహ్మాచారి. అక్బర్. వినీత్. సద్దాం. గనగోనిఅశోక్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జెన్ జీ ఫిట్నెస్ స్టూడియో జిమ్ ను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**ఫిబ్రవరి 23 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**సనత్ నగర్ 60 ఫీట్ రోడ్ లో జెన్ జీ ఫిట్నెస్ స్టూడియో జిమ్ ను ప్రొప్రైటర్స్ మల్లికార్జున్ నిషిత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు మల్లికార్జున్ నిషిత ఎమ్మెల్యే తలసానికి శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే తలసాని రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు మల్లికార్జున్ నిషిత కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ ఈరోజు వ్యాయామం అనేది మన జీవనశైలిలో తప్పనిసరి అని ప్రతి ఒక్కరు రోజు ఉదయం చిన్నారుల నుంచి వృద్ధులు గాక వ్యాయామం చేయాలని అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటామని సంతోషం వ్యక్తపరిచారు, అలాగే జిమ్ ప్రొప్రైటర్ మల్లికార్జున్ మాట్లాడుతూ మాకు పూర్తి సహకారాన్ని అందించిన కొత్తపల్లి రమేష్ గౌడ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామాన శేషు కుమారి, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పుట్టల శేఖర్,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్, భోగి బాలరాజ్, మీర్జా ఖలీల్ బెగ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నీతి పూడి శ్రీకాంత్, రాజేష్ ముదిరాజ్, భోగి పృథ్వీరాజ్, ఎస్పీ చక్రవర్తి, సాదక్ అలీ, ఒమర్, ఫోర్ వీల్ కార్స్ వడ్డీ మధు మోహన్,రాము, శంఖు,ఆర్.బి మహేష్, ,రవి ,దుర్గేష్,మల్లికార్జున్ నిషిత కుటుంబ సభ్యులు రమాదేవి, సునీల్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనంలో నిత్యం పురుగుల అన్నం దర్శనం

**ఎవరికి చెప్పుకోవాలనో దిక్కుతోచని స్థితిలో**

**అర్ధాకలితో విద్యార్థుల చదువులు**

**జిల్లా విద్యాధికారిణికి కంప్లైంట్ చేసిన**

**జమ్మిచేడు కార్తీక్,పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 23 :** అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలం తక్కశిల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు నిత్యం పురుగుల అన్నమే దర్శనమి స్తున్న సంఘటన కలకలంరేపు తుంది.దీనిపై సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారినికి జమ్మిచేడు కార్తీక్,పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ కలిసి కంప్లైంట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉండవెల్లి మండలం లో నిత్యం పాఠశాలలను పర్యవేక్షించాల్సిన మండల విద్యాశాఖ అధికారి పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. అందుకు బాధ్యులైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పై చర్యతీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తమ వంతుగా సహకారం అందించాలని కోరారు.



## నూతన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం

**విధులు, నిధుల వినియోగంపై సమగ్ర అవగాహన**





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 23:**జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు వారి అధికారాలు, విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ పరిపాలన ఎలా నిర్వహించాలి, అందుబాటులో ఉన్న నిధులను ఎలా సమర్ధవంతంగా వినియోగించాలి అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీకి లభించే నిధులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలయ్యే నిధుల వినియోగ విధానం, అభివృద్ధి పనులు చేపట్టే ప్రక్రియ, ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అమలు చేసే విధానం వంటి అంశాలను వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి ఐదు రోజుల పాటు కొనసాగనుంది. కార్యక్రమంలో టి.ఓ.టి శ్రీ గుర్రం రాములు గారు, బి. వెంకటేశ్వర్లు గారు (మండల పంచాయతీ అధికారి, జమ్మికుంట) పాల్గొని మార్గదర్శనం చేశారు. జమ్మికుంట మండలంలోని 20 గ్రామాల వార్డు సభ్యులు హాజరై శిక్షణ పొందుతున్నారు. గ్రామాభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.ం

## కరాటే పోటీలలో లత నవోదయ సైనిక్ విద్యార్థుల ప్రతిభ



**మందమర్రి ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):**మాన్య మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో పట్టణంలోని లత నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పలు బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ లత – నాగ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయలు అభినందించారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత





**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి:** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్నేహితుడి మరణాన్ని ఆయన తోటి స్నేహితులను కలసివేసింది. పూర్తి వివరాలోకి వెళితే టేక్మాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 లో పదవ చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. సమాచారం తెలుసుకున్న ఆయన తోటి స్నేహితులు కమ్మరి సిద్దయ్య, యంఎ సలీం, భవాని లింగన్న జగదీశ్, కోటి రమేష్ లు కిషన్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా రూ. 30వేల రూపాయలను అందచేశారు.ఈ సందర్బంగా సలీం, సిద్దయ్య మాట్లాడుతూ.. కిషన్ మరణం తమనేంతో కలచివేసిందని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూన్నట్లు వారు తెలిపారు.


## ఎన్.సి.సి విద్యార్థులకు సీ.ఎం. పరేడ్ కప్ ప్రశంసాపత్రాలు అందజేత




**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:**మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల ఎన్. సి. సి విద్యార్థులకు సీ.ఎం కప్ పరేడ్లో పాల్గొన్నవారికి ఉత్తమ ప్రశంస లభించినట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీన హైదరాబాదులోనే గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీ.ఎం. క్రీడా కార్యక్రమానికి నాగార్జునసాగర్ బీసీ స్కూలుకు చెందిన ఎన్.సి.సి విద్యార్థులు నిర్వహించిన పరేడ్ లో ప్రశంస లభించింది అని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వాహకులకు విద్యార్థులకు బహుమతిని అందజేశారు. సోమవారం పాఠశాల అసెంబ్లీ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్ విద్యార్థులకు ఆ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్ వెంకటేష్, గణేష్ ఏటిపి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం

## జోగిపేట వాసికి జీవనాధారంగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర రాజనర్సింహ





**సామాజిక తెలంగాణ అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్ :-** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న సంకల్పాన్ని మరోసారి కార్యరూపంలో చూపిస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను అందజేశారు.జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం దీర్ఘకాలంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసి, ప్రతినెలా రూ.10 వేల వ్యయంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్ అద్దెకు తీసుకుంటున్న కుటుంబానికి మంత్రి అండగా నిలిచారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైప్యాప్ మెషిన్‌ను అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ చర్య మరోసారి స్పష్టం చేసింది.ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులు మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకున్న పేదవారందరికీ పట్టాలు ఇవ్వాలి

***గుడిసెల కాలనీలోమౌలిక సదుపాయాలులి కల్పించాలి***

***సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్***

***కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా***




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ):** చేవెళ్ల పట్టణంలో సర్వే నెంబరు 75 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూములు 2022 లో నియోజకవర్గంలోని నిరుపేదలందరూ కలిసి సిపిఐ జెండా పట్టుకొని గుడిసెలు వేసుకున్నారు నాలుగు సంవత్సరాలు అయినా నేటికీ పట్టాలు ఇవ్వలేదని వారందరికీ ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వారు నివాసం ఉండే గుడిసెల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య డిమాండ్ చేశారు. శంకర్పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 500 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు కానీ స్థలాలు నేటికి చూపించలేదని చేవెళ్లలో పట్టాలు ఇవ్వాలని శంకర్పల్లిలో ఇండ్ల స్థలాలు చూపించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ చేవెళ్ల నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు చిత్తశుద్ధి ఉంటే చేవెళ్ల పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా ఇంటి స్థలం సర్టిఫికెట్ కోసం ఎదురుచూస్తు న్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మోకిలా పొన్నగుట్ట తండాలో గిరిజన రైతుల భూములను ల్యాండ్ పోలింగ్లో తీసుకున్న ప్రభుత్వం వారికి కేటాయించాల్సిన 800 గజాల స్థలాన్ని ఇవ్వకుండా వీరి పేరుతో ఉన్న భూమికి సంబంధం లేని వ్యక్తులకు ఎంజాయ్మెంట్ సర్వేలో వారి పేర్లను చేర్చి ఒరిజినల్ గిరిజన రైతులకు అన్యాయం చేయడం తగదని తక్షణమే ఒరిజినల్ రైతుల పేర్లను జాబితాలో చేర్చి ఎనిమిది వందల గజాల స్థలాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు ధర్నాలో మాట్లాడారు. పేదలకు న్యాయం జరిగే వరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం వడ్ల సత్యనారాయణ బాతరాజు నరసింహ సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ జిల్లా సమితి సభ్యులు మంజుల సుధాకర్ గౌడ్ సక్రు నాయక్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు గుడిసెలు వేసుకున్న నిరుపేదలు సుమారు 200 మంది ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా..?

**గుర్తింపు కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి.**






**షాద్‌నగర్, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):**రాష్ట్రంలో అధికార--ప్రతిపక్ష పార్టీల మధ్య జరుగుతున్న పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేయొద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర మండలి సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజా పాషా (కేపి) డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, అర్హత ఉన్న జర్నలిస్టులను పక్కన పెట్టడం తగదని ఆయన స్పష్టం చేశారు.గుర్తింపు కార్డుల కోతపై నిరసనగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరయ్యారు. జిల్లా శాఖ అధ్యక్షుడు శేరీబాయి గణేష్, కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, మండలి సభ్యులు, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేపి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును కూడా తొలగిస్తే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గతంలో అర్హతలేని వారికి కార్డులు ఇవ్వబోమని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు అర్హత ఉన్నవారినే పక్కన పెట్టడం విచిత్రమన్నారు. 20 నుండి 30 ఏళ్లుగా పాత్రికేయ రంగంలో సేవలందిస్తున్న వారిని గందరగోళానికి గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల అనేక మంది జర్నలిస్టులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జర్నలిస్టులు రంగారెడ్డి జిల్లా ఆదాయ శాఖ అధికారి సంగీతకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలనీ లేదా రద్దు చేయాలనీ, పాత విధానంలోనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. జిల్లా గుర్తింపు కమిటీ ఏర్పాటుకు ముందు నిబంధనల్లో సవరణ చేయాలని సమాచార కార్యాలయంలో కూడా వినతిపత్రం సమర్పించారు.ఈ ఆందోళనకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు పనుగంటి పర్వతాలు సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు.భారీగా తరలిన జర్నలిస్టులు...గుర్తింపు కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్‌నగర్ నుంచి భారీగా జర్నలిస్టులు తరలివచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాల్లో నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, దర్శనం శంకర్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిత్య నిర్మలచల రాజయోగ ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

**ఆశ్రమంలోని సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తాం-పెబ్బేరు మున్సిపాలిటీ నూతన పాలకవర్గ హామీ.**



**పెబ్బేరు, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ) :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గల ఏడవ వార్డులోనీ శ్రీ నిత్య నిర్మలచల రాజయోగ ఆశ్రమంలో కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పెబ్బేరు మున్సిపల్ నూతన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లును అధ్యక్షులు మోతే రాముడు వారి సహోదరులు, భక్త బృందం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలో 1992 నుండి నిత్యనిర్మలచల రాజయోగ ఆశ్రమం నడపబడుతున్నది. ఇట్టి కార్యక్రమానికి వేలాదిగా భక్తులు వస్తున్నారన్నారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాలు, భజనలు, ఆధ్యాత్మిక సేవలు అభినందించదగ్గవని, వారి సేవలను ప్రశంసించారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో వారితోపాటు హిందూ ఆధ్యాత్మిక, ధార్మిక సేవలో సభ్యునిగా ఉంటూ తాను కూడా పాల్గొన్నట్లుగా, ఇకముందు కూడ సానుకూలంగా మా వంతు సహకారం ఎల్లప్పుడూ అందుతుందని చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మోతే రాముడు ఆశ్రమంలో నెలకొన్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా మునిసిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, నూతన కౌన్సిలర్లు సానుకూలంగా స్పందించారు. తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడు ఆశ్రమానికి అందుతుందని ఆశ్రమ కమిటీ అధ్యక్షులు మోతే రాముడకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోతే వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమ భక్త బృందం, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని మద్య రాహిత గ్రామంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం








**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి :**మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ దాదాయిపల్లి గ్రామ ప్రజలకు విన్నపము,ఈ రోజు మన గ్రామంలో “ప్రతి ఒక్కరు -- ఒక చెట్టు” అనే సంకల్పంతో కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మన గ్రామ సర్పంచ్, ప్రియతమ యువ నాయకుడు శ్రీ దేశ్‌పాండే నర్సింగరావు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,మన గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా, అలాగే హరిత గ్రామంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో, అల్లాదుర్గ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రేణుక రెడ్డి, టేక్మాల్ సబ్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ ఉదయ్ భాస్కర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వర్,వార్డు సభ్యులు బంగారిగల్ల శేఖర్ గౌడ్, బంటు దుర్గేష్, బంగారిగల్ల మంజుల రాజు గౌడ్, పగిడకుల జోగయ్య, చిల్వర శేఖర్, తుడుం ప్రభాకర్,మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సహకరించిన ప్రతి ఒక్కరికీ మా తరపున హృదయపూర్వక ధన్యవాదములు సర్పంచ్ దేశ్‌పాండే నర్సింగరావు గ్రామ పంచాయతీ దాదాయిపల్లి పాల్గొన్నారు.

# మక్తల్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ముగింపు

## సభలో పాల్గొన్న - మంత్రి వాకిటి శ్రీహరి - మత్తు వదలండి- మైదానాలు చేరండి




**మక్తల్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:** ఓటమి విజయానికి తొలి మెట్టు క్రీడలపై ఆశ శ్వాస ధ్యాస ఉంటేనే ఉత్తమ క్రీడాకారులుగా రానించగల్గుతారు చిన్న చిన్న సమస్యలకు కుంగుబాటు వద్దు సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ముగింపు సభలో మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ లో నాలుగు రోజుల పాటు జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి ముగింపు వేడుకలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు ఫైనల్లో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై వనపర్తి జిల్లా 20 పాయింట్ల తేడాతో గెలుపొందగా మహిళల విభాగంలో రంగారెడ్డి జిల్లా జట్టు పై జోగులాంబ గద్వాల జిల్లా జట్టు 5 పాయింట్ల తేడా తో గెలుపొందింది ఇరు జట్ల మధ్య ఆడుతున్న తీరును మంత్రి శ్రీహరి స్వయంగా వీక్షించారు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి ఇ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు మక్తల్ లో అంగరంగ వైభవంగా కబడ్డీ పోటీలు జరిగాయన్నారు 33 జిల్లాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఇ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు మక్తల్ ప్రాంతానికి కబడ్డీ కి అవినాభావ సంబంధం ఉందని తెలియజేశారు మైదానం మాత్రమే క్రీడలో ఓడినా కూడా మళ్ళీ గెలిచే కసి వచ్చేలా చేస్తుందని పేర్కొన్నారు విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు మానసికంగా కుంగి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు క్రీడలు మాత్రమే వీటన్నిటికీ పరిష్కారం చూపగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటమి గెలుపునకు తొలి మెట్టు అని క్రీడాకారులకు సూచించారు క్రీడలపై ఆశ శ్వాస ఉంటేనే ఉత్తమ క్రీడాకారులుగా రానిస్తారని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచాన్ని వదిలి క్రీడలపై ధ్యాస పెడితే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు మక్తల్ లో 25 కోట్ల తో స్టేడియం త్వరలో నిర్మించబోతున్నట్లు మంత్రి తెలియజేశారు రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి మక్తల్ కు పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి వారికి హితబోధ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆటలు ఆడే సమయంలో క్రీడాకారులకు ఏదైనా గాయం అయితే



వారికోసం గచ్చిబౌలి లో హాస్పిటల్ నిర్మించనున్నట్లు తెలిపారు. మక్తల్ లోనిర్వహించిన కబడ్డీ పోటీలతో రాష్ట్రలోనే గొప్ప పేరు వచ్చిందని మంత్రి వెల్లడించారు. నాలుగు రోజుల పాటు క్రీడా కారులకు అన్ని వసతులు కల్పించిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు కబడ్డీ పోటీలను విజయవంతం చేసిన అధికారులను ఇ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి శాలువాతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మానస హనుమంతు మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్ కట్ట శ్రీనివాస్ నీలప్ప రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కొండయ్య మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ బీమా మన గ్రామానికి ధీమా

## గ్రామపంచాయతీ తో బీమా ప్రీమియం చెల్లింపు



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో సోమవారం "అందరికీ బీమా మన గ్రామానికి ధీమా" అనే కార్యక్రమాన్ని సర్పంచ్ పోనకంటి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మిక ప్రమాదాలు ఎప్పుడైనా సంభవించే అవకాశముండటంతో కుటుంబాలకు పీఎంఎస్‌బీవై బీమా ఒక ఆశ్రయంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి గ్రామపంచాయతీ తరఫున బీమాకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉపాధి హామీ కార్మికులు, ఒడ్డెర కులానికి చెందిన కార్మికులకు లేబర్ కార్డులు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. బీమా ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, అలాగే లేబర్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్, ఉపసర్పంచ్ తుమ్మల జయ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, సహకార బ్యాంకు మేనేజర్లు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# రాచన్న స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం-ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి ఫిబ్రవరి 23:కోహీర్ మండలం బడంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ రాచన్న స్వామి సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థాన జాతర మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల ఇష్టదైవమైన శ్రీ రాచన్న



స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,అందరూ సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సిం హారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్‌పాటిల్, నథానెయల్, జగదీశ్వంర్ రెడ్డి, కౌన్సిలర్ అరుణ్‌కుమార్,అక్షయ్ జాడే,రాజుయాదవ్, నర్సింహా యాదవ్,ఆలయ ఉత్సవ కమిటీ మెంబర్లు జగదీశ్ స్వామి,శ్రీపాల్ రాజయ్య,రాజ్‌కుమార్ మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భార్య ను వేదించిన భర్త, అత్తకు జైలు శిక్ష

## రూ. 11000 జరిమానా విధించిన కోర్టు

## మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి సరోజ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23: సామాజిక తెలంగాణ :**భార్యను వేదించిన భర్తకు ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష 11000 రూపాయలు జరిమానా విదిస్తూ పరిగి జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. శిల్పా తీర్పు వెల్లడించి నారని వికారాబాద్ జిల్లా మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ తెలిపారు. వివరాలలోకి వెళితే తేదీ 19.01.2016 రోజున మేడిపల్లి కలాన్ గ్రామం పూడూర్ మండలానికి చెందిన అర్ఫాన్ ఖటోన్ మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త అగు మొయిన్ పాషా మరియు అతని తల్లి అగు రహీమ బేగం ఇద్దరు కలిసి తనను అదనపు




వరకట్నం కోసం తనను మానసికముగా శారీరకముగా వేదించి కొట్టి ఇంట్లో నుండి, వెల్లగొట్టినారని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ ఎం . రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసును నమోదు చేసి విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్‌షీట్ ను ఫైల్ చేసి పరిగి కోర్ట్ నందు సమర్పించగా, పరిగి మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరస్తుల ఇద్దరికీ ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష రూ. 11000 రూపాయలు జరిమానా విదిస్తూ సోమవారం నాడు తీర్పు వెల్లడించినారు. ఇట్టి కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సమీన బేగం వ్యవహరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎం . రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కేసు నమోదు చేసి సాక్షులను విచారించి నేరస్తులను అరెస్టు చేసి చార్జ్ షీట్ ను ఫైల్ చేయడం జరిగింది. నేరస్తునికి శిక్ష పడేవిధముగా పని చేసిన కోర్ట్ డ్యూటి కానిస్టేబుల్ జి. నరేంధర్ రెడ్డి, లను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినంధించినారు.

# పేరుకుపోయిన పనులను పరిష్కరిస్తున్న పెబ్బేరు మున్సిపల్ వార్డు కౌన్సిలర్స్

# సొంత నిధులతో సమస్యల పరిష్కారం

## హర్షం వ్యక్తం చేస్తున్న వార్డుల ప్రజలు.



పెబ్బేరు, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ): పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో సంవత్సర కాలంగా పేరుకుపోయిన వివిధ పనులను ఆయా వార్డుల కౌన్సిలర్లు పరిష్కరిస్తున్నారు. గత పాలకవర్గం బాధ్యతలు దిగిపోయిన తర్వాత పట్టణ పరిశుభ్రత, సమస్యలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వివిధ వార్డుల ప్రజలు అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం రూపంలో సమస్యలు విన్నవించిన ఫలితం లేకపోయింది. నూతన పాలకమండలి ఏర్పడిన తక్షణమే మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి ల సహకారంతో ఆయా వార్డుల కౌన్సిలర్లు సమస్యలపై దృష్టి పెట్టి తమ సొంత నిధులతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఐదవ వార్డు చెలిమిల్ల లో కంప చెట్లు పెరిగిపోయి మురికి నీరు వెళ్లకుండా దుర్వాసనతో నిలిచిపోయిన ప్రాంతాన్ని వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివకుమార్ స్పందించి జెసిబి సహాయంతో ఆ సమస్యను



పరిష్కరించారు. నాలుగో వార్డ్ లో రామాలయం దేవాలయ ఆవరణ, చుట్టుపక్కల గల ప్రాంతాలలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో స్థానికులు అట్టి సమస్యను వార్డు కౌన్సిలర్ జములమ్మ తో వివరించగా తక్షణమే దేవాలయ ఆవరణలోని పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బందితో తొలగింప చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పదవ వార్డులో ప్రజలు తిరిగే రోడ్డుకు అడ్డంగా వివిధ పిచ్చి మొక్కలు పెరగడంతో వార్డు కౌన్సిలర్ మంగరాయి మన్యం సొంత డబ్బులతో జెసిబి సహాయంతో అట్టి మొక్కలను తొలగింపజేశారు. కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తున్న సంఘటనలతో వీరిని స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని పలు



గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలపై గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాడంతో పెబ్బేరు వార్డు కౌన్సిలర్లను నూటికి నూరు శాతం అభినందించాల్సిన విషయంగా పట్టణ ప్రజల అభిప్రాయం. ఇదే ఉత్సాహంతో రాబోయే ఐదు సంవత్సరాలు పట్టుదలతో ప్రజాక్షేత్రంలో, ప్రజల కొరకు పాటుపడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని మున్సిపాలిటీ పట్టణ ప్రజలు ఆశాభావ వ్యక్తం చేస్తున్నారు. ఆయా కార్యక్రమాలలో ఆరవ వార్డు కౌన్సిలర్ తాటికొండ కృష్ణ, 11వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ పర్వీన్ షకీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద రాములు తదితరులు పాల్గొన్నారు.

# చంపేస్తా నీ అంతు చూస్తా" అంటూ

# మర్డర్ కేసు సాక్షులకు ఉమ్మినేని రమేష్ బెదిరింపులు

## ఉమ్మినేని రమేష్ నుండి తమకు రక్షణ కల్పించాలని బాధితులు డిమాండ్

**బోనకల్, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):** గోవిందాపురం (ఎల్) గ్రామంలో జరిగిన ఎర్రబోయిన నాగేశ్వరావు హత్య కేసులో ప్రధాన ప్రత్యక్ష సాక్షిగా ఉన్న తమ్మారపు కోటేశ్వరి భర్త తమ్మారపు లక్ష్మణ్, సోమవారం మధ్యాహ్నం పొలం కు వెళ్తున్న సమయంలో ప్రథమ నిందితుడిగా ఉన్న ఉమ్మినేని రమేష్, తన గ్యాంగ్ ను వేసుకొని కాపుగాసి 'నా కొడకా చంపేస్తా, నీ అంతు చూస్తాం' అంటూ తీవ్ర బెదిరింపులకు



పాల్పడ్డాడు. మర్డర్ కేసు చివరి దశకు చేరుకున్న భయాందోళనలో తరచూ గతంలో కూడా సాక్షులను ఉమ్మినేని రమేష్ బెదిరిస్తున్నడు అని గతంలో పిర్యాదు కూడా చేశారు. ఈ సందర్భంగా నేడు బోనకల్ పోలీసు స్టేషన్ బాధిత కుటుంబం పిర్యాదు చేసి,ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో లాడఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావును కలిసి జరిగింది వివరించారు. వెంటనే స్పందించిన అడిషనల్ డీసీపీ బోనకల్ ఎస్సై తో ఫోన్ లో మాట్లాడి వెంటనే కేసు నమోదు చేసి తగిన దర్యాపు చేయాలని ఆదేశించారు.

# ఘనంగా సాగర్ మాత దేవాలయంలో పతాకావిష్కరణ

## దేవాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమంలో గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి



**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:**విజయపురి సౌత్ లోని సాగరా మాత దేవాలయంలో ఆదివారం డోకిపర్రు యూనివర్శల్ కాలేజ్ కరస్పాండెంట్ గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి చేతుల మీదుగా సాగర మాత పతాకావిష్కరణ ఘనంగా జరిగింది. ముందుగా ఆలయంలో నవదిన జపములు, దివ్యబలిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తులు, విచారణ గురువులు స్తోత్ర



గీతాలతో తేరు ప్రదక్షణ చేశారు. ఈ సందర్భంగా సాగరమాత గురుశ్రీ డాక్టర్ పామిశెట్టి బాలస్వామి మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో పండుగకు వచ్చే ప్రతి భక్తుడిని, విశ్వాసులను మీ వరములతో నింపి సంపూర్ణ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లేలా చేయండని సాగర్ మాతను ప్రార్థించారు. మార్చ్ నెల 7 నుంచి 9వ తేది వరకు సాగర్ మాత మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుంచి నవదిన జపములు, దివ్యబలిపూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పామిశెట్టి బాలస్వామి మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో పండుగకు వచ్చే ప్రతి భక్తుడిని, విశ్వాసులను మీ వరములతో నింపి సంపూర్ణ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో శాంతి సమాధానాలతో వర్ధిల్లేలా చేయండని సాగర్మాతను ప్రార్థించారు. వచ్చే నెల 7 నుంచి 9వ తేది వరకు సాగర్ మాత మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 6వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుంచి నవదిన జపములు, దివ్యబలిపూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ మాత ఆలయ విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్, గుంటూరు పునీత అంతోనివారి పుణ్యక్షేత్రం గురుశ్రీ అల్లం చిన్న శౌర్రెడ్డి, గుంటూరు డైరెక్టర్ కోల్సింగ్ యూత్ సెంటర్ గురుశ్రీ తుమ్మా కరుణాకర్రెడ్డి, ఆలయ పెద్దలు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌరిరాజు, ఆలేటి మరియదాసు, శౌరిబాబు, కట్టారాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన వియత్నాం బౌద్ధులు



**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:**నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సోమవారం నాడు వియత్నాం దేశానికి చెందిన భిక్షువులు, వియత్నాం బౌద్ధుల బృందం సందర్శించింది. హైదరాబాదులో ఒక సమావేశంలో పాల్గొనటానికి వచ్చిన 41 మంది వియత్నాం బౌద్ధ భిక్షువులు, బౌద్ధ మతస్తులు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు బుద్ధవనాన్ని సోమవారం సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం బుద్ధ వనములోని ప్రముఖ విభాగాలైన గౌతమ బుద్ధుని జీవిత ఘట్టాలను తెలిపే బుద్ధ చరితవనం, బౌద్ధంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన జాతక కథలకు సంబంధించిన జాతకవనం, శ్రీలంక దేశపు అవు కన బుద్ధ విగ్రహం ఉన్న ధ్యానవనం, పలు బౌద్ధ దేశాల లోని బౌద్ధ స్థూపాల స్థూప వనం సందర్శించారు. అనంతరం బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన తరువాత మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో తమ దేశం నుండి తెచ్చిన ప్రత్యేక పూజ సామాగ్రితో, పుష్పాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ధ్యాన మందిరంలో బుద్ధుని విగ్రహం ముందు ధ్యానం చేసిన అనంతరం వీరిని బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో బ్రోచర్లతో సత్కరించారు. అనంతరం వీరు నాగార్జునకొండ పురావస్తు మ్యూజియం సందర్శించారు.

# మంత్రి వాకిటి శ్రీహరి అండతో 16 వార్డు అభివృద్ధికి కృషి



**మక్తల్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు డిగ్రీ చదువుతున్న తనకు వార్డు కౌన్సిలర్ టికెట్ ఇవ్వడంతో పాటు తన విజయానికి అన్ని విధాలా సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేసి అందరి విజయానికి తోడ్పాటు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన తన తండ్రి రవికుమార్ సేవలను గుర్తించి తనకు టికెట్ ఇచ్చారని ఇ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో మక్తల్ పట్టణ అభివృద్ధి కుంటు పడిందని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని విమర్శించారు 16వ వార్డులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారైందని వాపోయారు సీసీ రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు ప్రారంభించామని డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు సైతం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు ఇ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి గారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# జిల్లాస్థాయి బాల్ బ్యాట్ మెంట్ లో సత్తా చాటిన బోనకల్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు

## గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ పద్మావతి






**బోనకల్, ఫిబ్రవరి 23 (సామాజిక తెలంగాణ):**సీఎం కప్ తెలంగాణ -2 వ ఎడిషన్ బాల్-బాడ్మింటన్ ఖమ్మం బాలికల జట్టుకు ద్వితీయ స్థానం. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో 21 నుంచి 23 వరకు నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో ఖమ్మం జట్టు తరుపున సోషల్ వెల్ఫేర్ బోనకల్ బాలికల ఈ విభాగంలో (ఫైవ్స్ ) రెండోవ బహుమతి ఖమ్మం జిల్లా గెలుపొందడం జరిగింది. బాలికల డబల్స్ లో ఖమ్మం జట్లు మూడు స్థానం పొందడం జరిగింది. ఈ క్రీడాలను ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఖమ్మం జిల్లా బోనకల్ బాల్ -బాడ్మింటన్ అసోసియేషన్, రాష్ట్ర బాల్-బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో నిర్వహించడం జరిగింది. గెలుపొందిన మొదటి మూడు జట్లకు లక్ష , 75 వేలు, 50 వేలు తెలంగాణ గవర్నమెంట్ ఇవ్వడం జరగింది. సోషల్ వెల్ఫేర్ బోనకల్ ప్రిన్సిపాల్ పి. వీ. పద్మావతి పిఈటి ఏ.కల, టీ. సంధ్య రాణి టీంని ,కెప్టెన్ కే. మధులత ని సత్కరించారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్



(కరీంనగర్ జిల్లా సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఫిబ్రవరి-23: కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన కీ.శే.అంకతి మల్లవ్వ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,సోమవారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ,అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో ఎస్ పి ఆర్ విద్యార్థినికి జిల్లా ద్వితీయ స్థానం




ఫిబ్రవరి 23(సామాజిక తెలంగాణ ):నల్గొండ జిల్లా దామచర్ల మండల కేంద్రంలోని ఎస్ పి ఆర్ పాఠశాల నందు నల్గొవ తరగతి చదువుతున్న సిహెచ్.వర్ణిక నల్గొండ జిల్లా ద్వితీయ స్థానం సాధించిందని రామానుజన్ ఫౌండేషన్ వారు ప్రకటించారు. వీరు సర్టిఫికెట్ తో పాటు గణితంలో మెలుకువలు నేర్చుకోవడం కొరకు పుస్తకమును కూడా బహుకరించడం జరిగింది. అట్టి విద్యార్థినిని పాఠశాల యందు డైరెక్టర్స్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి,నాదెండ్ల అయ్యన్న,కంభంపాటి శ్రీనయ్య, ప్రిన్సిపల్ స్వయంపాకల హరిత, విద్యార్థిని తండ్రి శ్రీనివాస్ ఉపాధ్యాయులు డేవిడ్ మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ప్రసంగిస్తూ ఎస్పిఆర్ పాఠశాలలు పటిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులకు తధానుగుణంగా మేలుకోలు నేర్పిస్తూ ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు తోడ్పడుతున్నాయని తెలియజేశారు.

# హద్నూర్ ఇష్టర్ గుట్టలో జరిగే జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరు కాగలరు






**సామజిక తెలంగాణ ప్రతినిధి ఫిబ్రవరి 23:** సంగారెడ్డి జిల్లా, న్యాల్కల్ క్రైస్తవ హద్నూర్ గ్రామంలో గల ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఈ రోజు హద్నూర్ క్రైస్తవ సంఘ పెద్దలు మరియు యువకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉజ్జీవ కూటముల్లో పాల్గొని ఆత్మీయంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విశ్వాసం, ఐక్యత, ప్రేమ మరింత ఆప్యాయత అనురాగాలు, మానవ విలువలు, బలపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హద్నూర్ మెథడిస్ట్ సంఘ కాపరి (సర్కిల్ ఇంచార్జ్) రేవ్. బి, జార్జ్ అబ్రహం తో పాటు సంఘ పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

# కుల వివక్షతో పసిపాప ప్రాణం బలైంది నిందితులకు కఠిన శిక్ష విధించాలి

## బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి. డి.బి.ఎస్.ఏ స్టేట్ కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్ డిమాండ్



**ఉస్మానియా యూనివర్సిటీ /హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 23:**దలిత్ బహుజన స్టూడెంట్ అసోసియేషన్ (డి.బి.ఎస్.ఏ) ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డి.బి.ఎస్.ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి దంపతులు దర్శనం కోసం ఆలయంలో ప్రవేశిస్తుండగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తుల దాడికి రెండు నెలల పసిపాప బలైందని ఆయన అన్నారు. పసిపాప పైన కులం పేరుతో దాడి చేయడం అమానుషమని, ఇది సమాజానికి మచ్చ అని పేర్కొన్నారు.ఈ రోజుల్లో కూడా కులం పేరుతో వివక్షకు గురి కావడం అత్యంత బాధాకరమని, రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధిత పసిపాప బీసీ చాకలి దంపతులకు న్యాయం జరిగే వరకు డి.బి.ఎస్.ఏ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై ఆధిపత్య కులాలు చేస్తున్న హింసను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇకముందు కూడా కులం పేరుతో దాడులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని, న్యాయం కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.బి.ఎస్.ఏ మరియు భీం డ్రమ్ నాయకులు వెంకట్, మహేష్, ప్రణయ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో పంచాయతీ కార్యాలయం నిర్మాణం నిలిపి వేయాలి




**పెద్దవూర /నల్గొండ జిల్లా /సామాజిక తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 23 :** నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పోతునూరు.ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మాణం చేపడుతున్న గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం నిలిపి వేయాలని ఎస్ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ అన్నారు సోమవారం పెద్దవూర ఎంఈఓ తరిరాము, ఎంపీడీవో మానే ఉమాదేవికి వినతి పత్రం అంద జేశారు.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాల లలో గ్రామ పంచాయతీ భవనం ఈ కట్టడం సరి కాదాన్నారు, కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలాలు లేక ఇబ్బంది పడుతుంటే ఈ పాఠశాల లో పంచాయతీ భవనం నిర్మించడం సరికాదని అన్నారు.ఒకపక్క ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు లేక మారుమూల గ్రామ ప్రాంతాలలో ఉన్నటువంటి బడులు మూతపడుతుంటే ఉన్న పాఠశాల లో పంచాయతీ భవనం నిర్మాణం చేయదాన్ని ఖండిడుతున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తక్షణమే ఆ గ్రామ పంచాయతీ కార్యాలయానికి కట్టడం నిలిపి వేసి, విద్యార్థుల కు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.





# అంశం: వందేమాతరం

**శీర్షిక: నిత్య నూతన గీతం**
**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

అక్షయ నవమి శుభ సందర్భంగా
వెలిసిన గీతం వందేమాతరం
దేశభక్తి భావన రగిలించె గీతం
వందేమాతరం
దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి
గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన
గేయం వందేమాతరం.

బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి
జాలు వారిన అక్షర జ్ఞానం
వందేమాతర గేయం
భారతీయుడిగా పుట్టిన ప్రతివాడి గుండెల్లో
పలికిన ఘీంకారమే వందేమాతర గేయం

భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం
బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై
నిలిచిన సమర నినాదమంత్రం
మనమంతా ఐక్యమత్యంతో ఉండాలని
కోరుకునే అమృత గీతం.
భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే మధుర గీతం.
బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన
గేయం వందేమాతరం
భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి
స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.



**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ**
**మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**

# "ధరణి పీయూష నాతల్లి తెలుగుభాష"

**సామాజిక తెలంగాణ కవితాంజలి**

సీ॥
కడిమి పూలగుత్తి, కైతల సంపత్తి
ఆరని క్రొవ్వొత్తి 'ఆంధ్రభాష'
ఎదలోని సొదలను కదిపేటి,కుదిపేటి
తేటి మాటల ఊట 'తెలుగు పాట'
సాహితీ వాటిక, సంస్కృతీ పేటిక,
నవరసాల గుళిక, 'నళినలతిక',
ఖండ చక్కెర కన్న, కలికి పెదవి కన్న
మధురాతి మధురమ్ము 'మాతృభాష'
వాగ్గేయకారుల వైదుషీ గరిమకు
రంగుల మహలు 'త్రిలింగ యాస'
గండపెండేరాల కవి కాళ్ల తొడిగిన
నేల తాల్పుల వీడు 'తెలుగు నాడు',
వీర,శృంగారాల విశృంఖలత్వంకు
శ్రీనాథు రసపుష్టి,'తెలుగు సృష్టి'
కమనీయ కావ్యము రమణీయ భారతం
భవబంధమోచన భాగవతము,
పామర జనవిందు,పండితుల పసందు
జాషువా చెలువొందు జిహ్వలందు,
వేడి ప్లాస్మా లాంటి విప్లవగీతాలు
జనపద గేయాలు, జావళీలు
స్మృతి కవితాబ్రహ్మ కృష్ణశాస్త్రులవారు
ఏడ్చారు మనల ఏడ్పించినారు
బూతులైతేనేమి? నీతులైతేనేమి?
చాటు పద్యాలకు చోటు తెలుగు
ప్రాసకు ప్రత్యూష, పదకవితల ఘోష,
శతకాల పుట్టిల్లు, కథల జల్లు!
ఇష్ట కావ్యాలెన్నొ, సంక్లిష్టలెన్నియో!
శ్లేషలెన్నొ మరి విశ్లేషలెన్నొ!
మత్తుగా ఒక చోట, మెత్తగా మరుచోట,
మనసున హత్తు 'గమ్మత్తు తెలుగు'
అన్యభాషల లేని అపురూప రీతుల
ఆటవిడిది అయ్యె 'అళగుతెలుగు'
లాలి పాటలు కొన్ని, తాళిపాటలు కొన్ని
అవ్వ పాట, పాలబువ్వ పాట,
అప్పగింతల పాట, అల్లుళ్ల పై పాట,
నలుగు పాటలు,శోభనాల పాట,
పుట్టినప్పుడు పాట, పోయినోడికి పాట,
చక్కని చిక్కని చెక్క భజన
ఎన్ని వైవిధ్యాలు! ఎన్నెన్ని ప్రక్రియల్,
ఎన్న శక్యము కాదు ఎవరికైన
బహుళ సాహితీరూపాల 'పాలవెల్లి',
మనసు రంజించు కావ్యాల 'మధురమల్లి'

తే.గీ॥
పలుకులమ్మకు పారాణి తెలుగు'వాణి',
అమరవాణీ వధూటిపై అలరు 'వోణి
వివిధ రీతుల అల్లిన విరుల 'వేణి
ద్రవిడ భాషల యజమాని తెలుగు 'బాణి'
పొగరు నిండిన గుండెతో పొగుడుచుంటి
"ధరణి పీయూష నాతల్లి తెలుగుభాష"



రచన: కొర్లగుంట సాయి ప్రసాద్
డా॥ కొర్లగుంట సాయి ప్రసాద్
Joint Director Health (retired)
7569913871
1-1-29/7/A/4, Plot No. 61, road no 4,
Commercial Tax Colony, Kothapet,
Hyderabad – 500068


# శ్రీ మార్కండేయ దేవాలయం లో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వానం



**నకిరేకల్ ఫిబ్రవరి 23 సామాజిక తెలంగాణ దినపత్రిక:** నకరికల్ పట్టణంలోనిపద్మశాలి కుల బాంధవులకు, మరియు భక్త జనులకు నమస్కారంమన కుల దైవం, చిరంజీవి అయినశ్రీ మార్కండేయ స్వామి వారి దేవాలయం నందుఈ నెల తేదీలు 26, 27, 28 నఅంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతోధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించబడుచున్నది.ఈ మహత్తర కార్యక్రమం మార్కండేయ దేవాలయం అభివృద్ధి భాగంగా జరుగుచున్నందున, భక్తులు, దాతలు, కుల బాంధవులు అందరూతమకు నచ్చినంతగా దాతలుగా సహాయ సహకారాలు అందించి,కుటుంబ సభ్యులతో సహా ఈ పవిత్ర కార్యక్రమానికి హాజరైస్వామి వారి ఆశీస్సులు పొందగలరని మనవి చేస్తున్నాము.ఈ మూడు రోజుల కార్యక్రమాన్నిఇంకా గ్రాండ్‌గా, ఘనంగా, చరిత్రలో నిలిచేలామన అందరి సహకారంతో విజయవంతం చేయుదాం.
సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం,
యువజన సంఘం, మహిళా విభాగం,
43 వార్డుల ప్రతినిధుల ఆధ్వర్యంలో జై మార్కండేయ । జై పద్మశాలి

# బి ఫార్మసీ 4వ సంవత్సరం విద్యార్థులకు న్యాయం చేయాలి

## స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం



కూకట్పల్లి సామాజిక తెలంగాణ. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో బి-ఫార్మసీ 4వ సంవత్సరం విద్యార్థులకు న్యాయం చేయాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ --- జేఎన్టీయూ అనుబంధ బి ఫార్మసీ కళాశాలల్లో చదువుతున్న వందలాది మంది విద్యార్థులను డిసెంబర్ 2025 లో విడుదల చేసిన సర్క్యులర్ ను చూపుతూ డిటైన్ అయినట్లు చెప్పటం బాధాకరమని అన్నారు. సెకండ్ సంవత్సరం నుండి థర్డ్ సంవత్సరం వరకు ఏయే నియమ నిబంధనలు అనుసరించి ప్రమోట్ చేశారో అవే నియమ నిబంధనల ను అనుసరించి థర్డ్ ఇయర్ నుంచి ఫోర్త్ ఇయర్‌కు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. అసలు క్రెడిట్స్ లేనప్పుడు 4వ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు రాయడానికి హాల్ టికెట్ ఎలా ఇచ్చారు అని ప్రశ్నించారు. ఎలాంటి క్రెడిట్ అవసరం లేదని స్పష్టంగా డిసెంబర్ 2023 లో విడుదల చేసిన రెగ్యులేషన్లలో ఉన్నప్పటికీ, విద్యార్థులను డిటైన్ చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 2023 నియమ నిబంధనల ప్రకారం విద్యార్థులను థర్డ్ ఇయర్‌కు ప్రమోట్ చేసి, ప్రస్తుతం ఫోర్త్ ఇయర్ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షలు రాయనివ్వకుండా డిటైన్ చేసినట్లు కళాశాల యాజమాన్యాలు వాట్సాప్ గ్రూపులలో పేర్లు ప్రకటించడంతో విద్యార్థులు తీవ్ర అయోమయంలోకి వెళ్లారని చెప్పారు.దీంతో స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం ప్రతినిధులు వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో కలిసి రిజిస్ట్రార్‌ను కలసి సమస్యను వివరించారు. వెంటనే డిటైన్ చేసిన విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జయరాం, రాజ్‌కుమార్, వసంత్, రిషి వరుణ్, రాబిన్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువు మృతి పై పెల్లుబిక్కిన ఆగ్రహం!

## నిందితులను కఠినంగా శిక్షించాలని ముక్త కంఠంతో డిమాండ్

## రాస్తారోకో లో పాల్గొన్న చేవెళ్ల సీనియర్ రజక సంఘ నాయకుల వెల్లడి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ):** సోమవారం తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతృత్వశీ లో చలో నాగర్ కర్నూల్ కార్యక్రమంకు బయలుదేరి శ్రీకారం చుట్టారు. నాగర్ కర్నూల్ లో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టీ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గత ఆరు రోజులు గా ఆందోళన చేస్తున్నారు. రజకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ, అలాగే శిశువు మృతికి కారణమైనటువంటి వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దాడి ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల మీద జరిగిన టువంటి దాడిగా భావిస్తున్నామని, ఇకముందు ఎలాంటి దాడులు జరిగిన సహించబమని హెచ్చరించారు. అలాగే బాధిత కుటుంబానికి ఒక కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడి తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందని ముఖ్యంగా ఆ దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరంగా స్పష్టం చేశారు . మనసును కలిచివేసే దుర్ఘటనగా దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం మాత్రమే కాదు, ఆ హింసలో అమాయక శిశువు ప్రాణం పోవడం మానవత్వానికే మచ్చ అంటూ పేర్కొన్నారు. ఇటువంటి ఘటనపై బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వారికి పూర్తి రక్షణ కల్పించే వరకు మా పోరాటం ఆగదు అంటూ తేల్చి చెప్పారు. అమాయకపు రోజులు పోయాయి తిరిగి మీ రెడ్డి లను గుడిలోకి రాకుండ తరిమె రోజులు తెస్తాం అంటూ రాస్తారోకోలో పాల్గొన్న ప్రతి గొంతు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రజక కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నాలో పాల్గొన్న వారిలో రజాకాభివృధి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరాజ కృష్ణమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్,శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావ్, రాష్ట్ర కార్యదర్శి ఉపనూతల శ్రీనివాస్, జనాలేలా శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అజయ్, కొత్తూరు మండలం చిలకమర్రి నర్సింలు,గండిపేట మండలం అధ్యక్షులు మురళి, శంకర్ పల్లి మండల అధ్యక్షులు మల్లేష్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవుని విజయ లక్ష్మి శర్వ లింగం, జిల్లా కమిటీ సభ్యులు జంగన్నోల్లా మల్లేష్, కృష్ణ, రాజేష్, వెంకటేష్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com